# బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి





వెంకట్రావుపేటలో ప్రచారం చేస్తున్న లక్ష్మీనరసింహారావు కూతురు నివేదిత , పోతారంలో బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు
- కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి

వేములవాడ, నవంబర్ 27: బీఆర్ఎస్‌తో సమగ్రాభివృద్ధి సాధ్యమని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని లాలపల్లి రహదారి శ్రీ బద్ది పోచమ్మ ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయడానికి ముదిరాజ్ కులస్తులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా చల్మెడకు వారు సంపూర్త మద్దతు ప్రకటించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం చల్మెడను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామాల లక్ష్మీరాజం, రామతీర్థపు రాజు, గజానందరావు, సంఘం అధ్యక్షుడు లక్ష్మీరాజం, ఉపాధ్యక్షుడు పండుగ రాజు, గౌరవాధ్యక్షుడు రాములు, కార్యవర్గ సభ్యులు కర్ల శేఖర్, జలపతి, దేవయ్య, రాజయ్య, కనకయ్య, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, ఈగ సురేశ్ ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మైనార్టీ నాయకులు

వేములవాడ పట్టణ బీజేపీ సీనియర్ నాయకుడు, మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ బాబా బీజేపీని వీడి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో పార్టీలో చేరిన బాబాకు లక్ష్మీ నరసింహారావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితుడినై, బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరానని చెప్పారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చల్మెడ గెలుపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ బాబా రాకను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ఎన్నికల్లో కారు గుర్తు గెలుపుకు కృషి చేయాలని కోరారు. గెలిచిన వెంటనే ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, నాయకులు అక్రమ్, షకీల్ జానీ, షాహిద్ పాషా, మధు, సంధాని ఉన్నారు.

### చల్మెడ కూతురు నివేదిక

మేడిపల్లి, నవంబర్ 26: వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నివేదిత, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ కోడలు తేజస్విని మేడిపల్లి మండలం కాచారం, భీమారం మండలం వెంకట్రావుపేట, కమ్మరిపేట గ్రామాల్లో సోమవారం కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, సర్పంచ్ పిట్టల లక్ష్మి, రాజారెడ్డి, ఎంపీటీసీ సుధవేని లక్ష్మి, భూమేశ్ గౌడ్, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్, జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్‌కుమార్, నాయకులు నాంపల్లి నర్సయ్య, రెబ్బాస్ మల్లయ్య, చిన్న రాజం, భీనవేని జల, గంగరాజం, బంగారు దీపక్, రామానుజం, మల్లయ్య, అజయ్, గంగారాం, రెడ్డి, నాగభూషణం, రవీందర్, కడతల వెంకటేశ్, బూస రాకేశ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ: కోరుట్ల బస్టాండ్ రహదారి దుకాణాల్లో ప్రచారం చేస్తున్న నాయకులు

### కథలాపూర్‌లో నాయకులు

కథలాపూర్, నవంబర్ 27: పోతారం, సిరికొండ, భూషణరావుపేట, తక్కళ్లపెల్లి, బొమ్మెన, పెగ్గెర్ల, గంభీర్‌పూర్, చింతకుంట గ్రామాల్లో వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు ధర్మపురి జలేందర్, కల్లూరి రమేశ్ పాల్గొన్నారు.

### చల్మెడకు మద్దతుగా ప్రచారం

వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా వేములవాడలో నాయకులు ప్రచారం నిర్వహించారు. కోరుట్ల బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా బద్ది పోచమ్మ ఆలయం వరకు రహదారి వెంట ఉన్న దుకాణాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని యజమానులను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి పట్టణాధ్యక్షుడు లైశెట్టి మల్లేశం, కౌన్సిలర్లు మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేశ్, కోఆప్షన్ సభ్యులు కట్కం శ్రీనివాస్, బాబున్, అంజాద్ పాషా, అక్రమ్ పాషా తదితరులున్నారు.





కోనరావుపేట: మల్కపేటలో బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న చల్మెడ సతీమణి సునీల, కొండాపూర్‌లో చల్మెడకు మద్దతుగా ఓటును అభ్యర్థిస్తున్న నేతలు

## వినోద్‌కుమార్ ఇంటింటా ప్రచారం



ఓటు అభ్యర్థిస్తున్న వినోద్‌కుమార్, తుల ఉమ

కథలాపూర్, నవంబర్ 27: గంభీర్‌పూర్ గ్రామంలో సోమవారం రాత్రి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలు పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, నస్కూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్‌బాబు

మేడిపల్లి, నవంబర్ 27: సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు అన్నారు. భీమారం మండలం రంగాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సోమవారం జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని తెలిపారు. రాబోయే ప్రభుత్వంలో కలికోట సూరమ్మ చెరువు పనులను వెంటనే ప్రారంభిస్తామని సీఎం కేసీఆర్ తెలుపడం సంతోషకర విషయమన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, వైస్‌ఎంపీపీ దొంతి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రవీందర్‌రావు, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు మిట్టపెల్లి భూమారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు సుధవేని గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం వేంకటేశ్వరుని కల్యాణం

చందుర్తి, నవంబర్ 27: కార్తీక పౌర్ణమి సందర్భంగా వేంకటేశ్వరుని కల్యాణం కనుల పండువగా సాగింది. సోమవారం మండలంలోని చందుర్తి– రామన్నపేట మధ్యలో గల వేంకటేశ్వరుడి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణం, హోమం నిర్వహించారు. పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా నిర్వాహకులు అన్నదానం చేశారు ఇక్కడ ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్ దమ్మ ఆనందం, ఏఎంసీ డైరెక్టర్లు సిరికొండ మల్లయ్య, పోతరాజు నగేశ్, నాయకులు ఈశ్వర్, నారాయణ ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు



వేములవాడలో సమావేశానికి హాజరైన కేంద్రసాయుధ బలగాలు

- ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ, నవంబర్ 27: వేములవాడ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా కేంద్ర సాయుధ బలగాలు జిల్లాకు వచ్చాయని తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు. సమసామత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కల్పించామని తెలిపారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు చెక్‌పోస్టులు, జిల్లా భౌగోళిక పరిస్థితులను బీఎస్ఎఫ్ అధికారులకు వివరించారు. సమావేశంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కరుణాకర్, ఎస్ఐ రమేశ్, బీఎస్ఎఫ్ కమాండెంట్ తదితరులు ఉన్నారు.



కేంద్రసాయుధ బలగాల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్